---

పల్లవి: భజరే నంద గోపాల హరే భజరే నంద గోపాల హరే ||3||

మురళీ గాన లోల దూరమేల దిగిరా కృష్ణా
కడలై పొంగుతున్న ప్రేమ నీల కద రా కృష్ణా
అందుకో సంబరాల స్వాగతాల మాలిక
ఇదుగో నిన్ను చూసి వెలుగుతున్న ద్వారక ||పల్లవి||

మా ఎద మాటున దాగిన ఆశలు వెన్నెల విందనుకో
మా కన్నులు కందని మాయలు చూపుతూ మెల్లగ దోచుకుపో
గిరినే వేలిపైన నిలిపిన మా కన్నయ్యా
తులసీ ధలానికే ఏల తూగినావయ్యా
కొండంత భారం గోరంత చూపిన లీలా కృష్ణయ్య
మా చీరలు దోచిన అల్లరి ఆటలు మా పైన ఏమాయ
భజరే భజరే భజరే ...బజ.... బజ ||పల్లవి||

మాయది కావని మాధవుడునే అని చేరిన ప్రాణమిది
మా మాయని బాధని పిల్లని గ్రోవిలా రాగం చేయమని
ఎవరిని ఎవరితోటి ముడిపెడుతూ నీ ఆట
చివరికి ప్రతి ఒకరిని నడిపెదవు కదా నీ బాట
తీరని వేదన తీయని లాలన అన్నీ నువ్వయ్యా ||పల్లవి||



www.telugulyrics.org